ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 11-06-2025 పేజీలు : 8

## ఏనుగులగడ్డ ప్రయాణికుల కల సాకారం చేసిన మంత్రి సురేఖ

- బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కష్టాలపై స్పందించిన మంత్రి
- మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సురేఖ
- సురేఖ విజ్ఞప్తికి రూ. 50 లక్షలు కేటాయించి, తక్షణమే ఏర్పాట్లు చేయాలని అధికారులకు పొన్నం ఆదేశం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

7





# బెల్టు జోరు ప్రజలు బేజారు



- తాకట్టు పెట్టి తాగుతున్న మందుబాబులు. - స్పందించని ఎక్సైజ్ శాఖాధికారులు



పరకాల, జూన్ 10, ప్రజా జ్యోతి
పరకాల పట్టణంలో బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతోంది. పల్లెలు.. పట్టణాలని తేడా లేకుండా ఎక్కడికక్కడ దుణాలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల ధరలు పెంచి బహిరంగంగా విక్రయాలు చేపడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్ట్ తీస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించినా.. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. పరకాల పట్టణంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.

### 24×7 ఓపెన్..

పరకాల పట్టణంలోని బస్టాండ్ వెనక నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు ఏ టైం కైనా ఓపెన్ గానే ఉంటాయని పలువురు విమర్శిస్తున్నారు. మందుబాబులు తమ దగ్గర డబ్బులు లేకుంటే మొబైల్ ఫోన్లు, తమ బండ్లను సైతం కుదవ పెట్టుతున్న సంఘటనలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి.

## సన్నబియ్యం పంపిణీతో సంబరాలు చేసుకుంటున్న నిరుపేదలు

- మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం
- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులు
- ములుగు జిల్లాలో ఎక్కువగా సన్నవడ్లను పండిస్తున్న రైతన్నలు

7 లో..

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
ములుగు జిల్లాలో రైతాంగం ఎక్కువగా సన్నవడ్లను సాగుచేస్తున్న తరుణంలో జిల్లాలో పండించిన వరి ధాన్యాన్ని ఇక్కడి ప్రాంత ప్రజలకు బియ్యం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతినిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయి.



## కన్న కొడుకే కన్నం వేశాడు

- తన సొంత ఇంటిలోనే 16 తులాల బంగారం అపహరణ చేసిన వైనం
- 24 గంటల్లోనే కేసును ఛేదించిన మిల్స్ కాలనీ పోలీసులు
- చోరీ చేసిన బంగారం, ఒక ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం

3 లో..

వరంగల్ సిటీ, జూన్ 10 (ప్రజాజ్యోతి):
ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడని అంటారు. కానీ ఆ నానుడి సరికాదని చూపారు మిల్స్ కాలనీ పోలీసులు. తన ఇంట్లోనే దొంగతనం చేసిన ఇంటి దొంగని 24 గంటల్లోనే పట్టుకున్నారు.



# భూభారత్ చట్టం రైతులకు చుట్టం

## వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి

**రాయపర్తి జూన్ 10, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతన్నలకు చుట్టం లాంటిది అని వరంగల్‌రెవెన్యూ డివిజనల్ అధికారి సత్యపాల్ రెడ్డి అన్నారు. మంగళవారంపెరిక వేడు, కొత్తూరు.గ్రామాలలో తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రెవిన్యూ సదస్సు ల లోభాగంగా గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సత్యపాల్ రెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి వరంగల్ పాల్గొని. భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. మరియు భూమి సమస్య లు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపినారు. రైతుల సమస్యలను విని దరఖాస్తులను స్వీకరించారు. ఇట్టి కార్యక్రమం మూలో. శ్రీవాసరెడ్డి. డి.టి.. కిరణ్ కుమారి. సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్ ఎం ఆర్ ఐ ,సంధ్యా రాణి. ఏ ఆర్ ఐ సర్వేయర్ వీరాస్వామి. వెంకటే కార్యదర్శి, మురళి, స్వప్న, ఎల్లయ్య, నర్సయ్య. అంకూ స్. రికార్డు అసిస్టెంటలు పాలుగోన్నారు.



# సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన మిల్స్ కాలనీ సీఐ

**వరంగల్ సిటీ, జూన్10(ప్రజాజ్యోతి):** మిల్స్ కాలనీ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బొల్లం రమేశ్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠ పెంచేలా విధులు నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలని సీఐకి సీపీ సూచించారు.



# పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## - పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్



**వరంగల్ సిటీ, జూన్10 (ప్రజాజ్యోతి):**
నగరంలోని 21వ డివిజన్ పరిధి ఎల్ బి నగర్ లో వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం చేపట్టారు. కంటి పరీక్షలు హెచ్ఆర్ బీకే భానుప్రకాష్ ఇండియన్ క్లాసికల్ యాక్టివేషన్ అండ్ నేచురపతి నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ గార్లు పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్బీనగర్ పేద ప్రజలు నివసించే స్లమ్ ఏరియా కావున ఈ అవకాశాన్ని పేద మధ్య తరగతి వారికి ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం మరియు వాటికి సహకరించిన వాసన్ ఐ కేర్ మరియు హెచ్. ఆర్. బి.కే. భానుప్రకాష్ ఇలాంటివి ఇంకా నిర్వహించి పేద ప్రజలకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గోషికొండ సుధాకర్, గోరంట్ల రాజు, ఆకెన వెంకటేశ్వర్లు, బైరి మురళీకృష్ణ, కోమాకుల నాగరాజు, బింగి మహేష్, స్వర్గం దశరథం, గాదె ప్రభాకర్ గార్లతో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రతన్ నోముల, కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప సాయి, కోట సతీష్, కందుకూరి శ్రీనివాస్, గాదే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరి సుభద్ర మరణం కుటుంబ సభ్యులకు పార్టీకి తీరని లోటు

## - మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రాంబాబు

**రాయపర్తి, జూన్ 10, ప్రజా జ్యోతి:**
కందుకూరి సుభద్ర మృతి పార్టీకి కుటుంబానికి తీరని లోటుంది మాజీ రాయపర్తి మండల పరిషత్ అధ్యక్షులు నాగపురి రాంబాబు అన్నారు. మంగళవారం ఉకల్ గ్రామంలోని ఎస్సీ కాలనీ కందుకూరి మురళి భార్య కందుకూరి కలమ్మ గుండెపోటుతో మంగళవారం మరణించిన సందర్భంగా రాయపర్తి మండలం మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు నాగపురి రాంబాబు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది . ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కందుకూరి సుభద్ర శంకర్ దళిత రత్న పూలపాక బిక్షపతి కందుకూరు రవి గొల్లపల్లి సదా



శ్రీను గిద్ద వెంకన్న, మంద నరసయ్య , కందుకూరు వెంకటయ్య ,కందుకూరు యాకయ్య ,మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్ష కార్యదర్శులుగా దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చుంచు రమేష్




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు 11 వ చాటర్ నైట్ 12వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు అధ్యక్షుడు మెరుగు రమేష్ అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ..రూరల్ ప్రాంతంలో ములుగు లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ అవసరార్థులకుబ్లాంకెట్స్,దుప్పట్లు,టార్పాలీన్‌కవర్స్ అందజేస్తు న్నారు,అంగర్ రిలీఫ్ అవగాహన సదస్సులు స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు బ్యాగ్స్,నోట్ బుక్స్,ఎగ్జామ్ నోట్ బుక్స్,ఎస్సెస్సీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ ఉచితంగా అందజేస్తున్నారు.320 ఎఫ్ డిస్టిక్ లో ములుగు క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందువరుసలో ఉంటుందని అన్నారు.నంతరం నూతన కమిటీనిఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ సుధాకర్ రెడ్డి(ఎలెక్ట్ )నూతన అధ్యక్షుడు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి ఆడెపు రాజు, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గంధ్ర కోట సుధీర్,సెకండ్ వైస్ ప్రెసిడెంట్ బోయినపల్లి శ్రీధర్ రావు ఇతర కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు.ఇండక్షన్ ఆఫీసర్ ఎం.పద్మజాదేవి లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు లో కొత్తగా లైనిజంలోకి వచ్చిన సభ్యుడు రుద్రోజు వంశీకృష్ణకు లయనిజం గురించి వివరించి వారిని లయన్స్ క్లబ్ లోకి ఆహ్వానించారు.నూతన అధ్యక్షుడు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ ద్వారా ఇకముందు కూడా సేవాకార్యక్రమాలుకొనసాగిస్తూ అవసరార్థులను ఆదుకుంటామని మరిన్నిసేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 320ఫ్రెండ్స్ డాక్టర్ ఏ రాజేశ్వరి,ఎలక్ట్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ పుట్ట హరి కిషన్ రెడ్డి,జిఎస్ టి కోఆర్డినేటర్ రేగురి రమణారెడ్డి,రీసన్ చైర్పర్సన్ పెద్ది రేవతి,జోన్ చైర్ పర్సన్ ఆకుల వనజ,పిఆర్ సి పద్మజాదేవి,ములుగు లయన్స్ సానికొమ్ము రవీందర్ రెడ్డి,కొండి సాంబ శివ,ముక్కు సుబ్బారెడ్డి, సుంకరి రవీందర్,సముద్రాల రఘు,డాక్టర్ అల్లెం అప్పయ్య,ఉదయ్ కిరణ్, హరిచంద్రా రెడ్డి,లక్క నవీన్ రెడ్డి,వెల్దండ శ్రీధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను సద్వినియోగం చేసుకోండి

## - 42వ డివిజన్ కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్




**వరంగల్ సిటీ, జూన్10 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఆర్టిఏ జంక్షన్ వద్ద గల వరంగల్ తూర్పు సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రి కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశాలను అర్హులైన విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డా.వి రాధిక ఆధ్వర్యంలో అధ్యాపక బృందంతో కలిసి కార్పొరేటర్ నివాసంలో కళాశాల ప్రవేశాల పోస్టర్ ను కార్పొరేటర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం కార్పొరేటర్ చందన మాట్లాడుతూ వరంగల్ తూర్పు గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినిలు ప్రవేశం పొందాలనీ, ఈ గురుకుల కళాశాలలో అన్ని రకాల వసతి సౌకర్యాలను విద్యార్థులకు కల్పింస్తుందనీ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు అందరూ అంకితభావంతో పనిచేస్తారని తెలిపారు. ప్రవేశాల కొరకు 7995010683, 7702676584 గల ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని, విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా.వి రాధిక తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో అరుదైన క్యాన్సర్ శస్త్రచికిత్స విజయవంతం

**వరంగల్ సిటీ,జూన్10(ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరానికి చెందిన చెందిన రమ(47) ఒకటిన్నర నెలలుగా పొట్ట నొప్పితో బాధపడుతూ పలు ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ తగిన దిశలో చికిత్స అందలేదు. అనంతరం ఆమె మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో సంప్రదించగా, సంపూర్ణ పరీక్షల అనంతరం గాల్‌బ్లాడర్ క్యాన్సర్ (పిత్తాశయ క్యాన్సర్) గా నిర్ధారణ అయింది. తదనంతరం డా. ఎన్ సునీల్ (కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), అనస్థీషియా డా. వాసు మరియు ఇతర ఓటి బృంద సభ్యుల సహకారంతో కార్సినోమా గాల్‌బ్లాడర్‌కు స్టేజింగ్ లాపరోస్కోపీ మరియు రాడికల్ కోలీసిస్టెక్టమీ అనే అత్యాధునిక శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. శస్త్రచికిత్స అనంతరం ఆమె ఎటువంటి సమస్యలు లేకుండా త్వరగా కోలుకుంది. తదుపరి చికిత్స కోసం మెడికల్ ఆంకాలజీ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ తరహా శస్త్రచికిత్సలు వరంగల్ జిల్లాలో చాలా అరుదుగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా డా. సునీల్ మాట్లాడుతూ, ఇక నుంచి పెద్ద స్థాయి గ్యాస్ట్రో ఇంటస్టినల్ (జిఐ) మరియు జిఐ ఆంకాలజీ శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదు. వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో అత్యాధునిక గ్యాస్ట్రో చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇది ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్ద దోహదం చేస్తుంది అని తెలిపారు.

# పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహణపై ఒకరోజు శిక్షణ

**భూపాలపల్లి టౌన్,ప్రజా జ్యోతి, జూన్ 10:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లాస్థాయిలో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణపై, ఒకరోజు శిక్షణను ఒక ఉపాధ్యాయుడు మరియు పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికునికి జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ అధ్యక్షతన ఇవ్వనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి ఆరోగ్యవంతంగా జీవించేటప్పుడు అతని మెదడు చురుకుగా పనిచేసి విద్యలో రాణిస్తారని, దీన్ని ఉద్దేశంగా ప్రభుత్వము ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా డీఈఓ రాజేందర్ గుర్తు చేశారు. ప్రతి పాఠశాల పరిధిలో చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులు ఉపయోగించేటువంటి శౌచాలయం పరిశుభ్రంగా ఉండే



విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్ రిసోర్స్ పర్సన్ రామయ్య రజిత తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకే కన్నం వేశాడు

- తన సొంత ఇంటిలోనే 16 తులాల బంగారం అపహరణ చేసిన వైనం
- 24 గంటల్లోనే కేసును చేదించిన మిల్స్ కాలనీ పోలీసులు
- చోరీ చేసిన బంగారం, ఒక ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ స్వాధీనం



**వరంగల్ సిటీ, జూన్ 10 (ప్రజాజ్యోతి):**
ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడని అంటారు. కానీ ఆ నానుడి సరికాదని చూపారు మిల్స్ కాలనీ పోలీసులు. తన ఇంట్లోనే దొంగతనం చేసిన ఇంటి దొంగని 24 గంటల్లోనే పట్టుకున్నారు. కేసు వివరాలను మంగళవారం వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడిస్తూ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖిలా వరంగల్ పడమరకోటకు చెందిన గుర్రపు రామకృష్ణ కు భార్య సవిత రాణి, కుమారుడు జయంత్, కుమార్తె శ్రీనిధి ఉన్నారు. ఈనెల 8వ తేదీన గుర్రం రామకృష్ణ భార్య, కుమార్తెతో కలిసి హైదరాబాదులో ఓ శుభకార్యానికి వెళ్లాడు. ఫంక్షన్ ముగించుకొని తిరిగి అదే రోజు రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్నారు. బీరువా తాళాలు తెలిసి ఉండగా అనుమానంతో లోపల వెతకగా అందులో ఉండవలసిన ఆరున్నర తులాల హారం, ఐదున్నర తులాల చిన్న హారం, రెండు బంగారు గొలుసులు, రెండు తులాల నెక్లెస్ మొత్తం 16 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. దీంతో కంగుతిన్న బాధితుడు వెంటనే మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సెంట్రల్ జోన్ డిసిపి సలీమా బేగం ఆదేశాల మేరకు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ మరియు సిబ్బంది వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. సోమవారం ఫోర్ట్ రోడ్డు జంక్షన్ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా నిందితుడు పోలీసులను చూసి పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని వద్ద నుండి 11.16 తులాల బంగారం రికవరీ చేయడం జరిగింది. నిందితుడు జయంత్ (23) హనుమకొండ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బిబిఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అదే కాలేజీలో ఒక అమ్మాయి తో ప్రేమ వ్యవహారం నడిపిస్తూ జల్సాలకు డబ్బులు అవసరం అవ్వడం మరియు గతంలో హైదరాబాదులో ఒక ఫుడ్ కోర్ట్ పెట్టి నష్టపోవడంతో, చేసిన అప్పులు తీర్చడం కష్టంగా మారడంతో సొంత ఇంట్లోనే దొంగతనానికి పూనుకున్నాడు. ఇంట్లో వారు ఫంక్షన్కు వెళ్లగా అదే అదునుగా భావించి ఇంట్లోని బంగారం దొంగతనం చేసి కొంత బంగారం కరిగించి అమ్ముదామని తీసుకెళ్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు. దొంగతనం కేసు చేదించడంలో ప్రతిభ కనబరచిన మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్, ఎస్ఐ లు శ్రీకాంత్, సురేష్, కానిస్టేబుల్ లు ప్రవీణ్ రెడ్డి, వాజిద్ పాషా, నరేందర్, హోంగార్డు రఫీ మరియు ఇతర సిబ్బందిని వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ ప్రత్యేకంగా అభినందించారు.

**తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలి.**

**ఏసిపి నందిరామ్ నాయక్:**
తల్లిదండ్రులు యుక్త వయసు వచ్చిన పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ తెలిపారు. టీనేజ్లో ఉన్నప్పుడు చెడు అలవాట్ల పట్ల యువత తొందరగా ఆకర్షితులు అవుతారని తద్వారా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసి జైలు పాలయ్యే అవకాశం ఉందని అన్నారు. ఉజ్వలమైన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పిల్లల మానసిక స్థితిగతులపై దృష్టి సారించాలని, వారితో సన్నిహితంగా ఉంటూ సన్మార్గంలో ఉండేలా ప్రయత్నించాలని ఈ సందర్భంగా ఏసీపీ తెలిపారు.

# బడిబాట కరపత్రం ఆవిష్కరణ




**మహాముత్తారం,జూన్ 10. ప్రజాజ్యోతి:**
మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నిమ్మగూడెంలో ప్రధానోపాధ్యాయులు పాపయ్య ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి సమక్షంలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పట్ల గ్రామంలోని తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల నిమ్మగూడెం యందు ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్య బోధన జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.అనంతరం బడిబాట నమోదు రిజిస్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 10:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకూటమి ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసే విధంగా సాక్షి సీనియర్ రిపోర్టర్కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్ట్ ను నిరసిస్తూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జిలు ధరించి, ర్యాలీ నిర్వహించి,జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి కి వ్యతిరేక నినాదాలతో హోరెత్తించిన జర్నలిస్టులు. సాక్షి ఛానల్ పత్రిక కార్యాలయాలపై దాడులను ఖండిస్తున్నామని అక్రమంగా అరెస్టు చేసిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలని జర్నలిస్టు లు డిమాండ్ చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి



**రాయపర్తి జూన్ 10 ప్రజా జ్యోతి:**రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు నాగుల సారయ్య మంగళవారం అనారోగ్యం తో మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించినరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ , ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి,చిన్నల ఉప్పలయ్య, కస్ర బోయిన రాజు(పెద్ద గొల్ల ),చందు సతీష్, ఉబ్బని సింహాద్రి,బల్లెం యాదగిరి, మైస వెంకటేశం, బండారి అశోక్, ఉబ్బని మధు,పెద్దగోని జీవన్ నాగుల వేణు మాధవ్, క్రాశబోయిన కుమార్, నాగుల కుమార్,మామిండ్ల అశోక్, గుగులోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కంబ్యాండ్ అనువల్ ట్రైనింగ్ క్యాంపుకు సెలెక్టైన ఎల్ బి కాలేజీ ఎన్.ఎన్.సి క్యాడెట్లు



**వరంగల్ సిటీ, జూన్10 (ప్రజాజ్యోతి):** నగరంలోని ములుగు రోడ్డులో గలలాల్ బహదూర్(ఎల్ బి)కళాశాల ఎన్ ఎన్ సి ఆర్మీ (10 తెలంగాణ బెటాలియన్) నుండి మామునూరు పోలీస్ ట్రైనింగ్ లో జరుగుతున్న కంబ్యాండ్ అనువల్ ట్రైనింగ్ క్యాంపుకు 8మంది క్యాడేట్స్ వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. అరుణ డిహెచ్ రావు తెలిపారు. ట్రైనింగ్ కు వెళ్లిన వారిలో శివాని ఆర్ ఏ, హాస్య బేగం, ఎస్ మనుష, శ్రీవాస్ స్వామి, వికాస్, వర్ధన్, సాయి చందర్, వెంకటేశ్వర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ పది రోజుల ఉమ్మడి ఖమ్మం, వరంగల్ స్థాయిలో జరిగే క్యాంపులో ఫైరింగ్ లో సెలెక్ట్ అయితే రాష్ట్రస్థాయికి వెళ్తారని అన్నారు. ఎంతో క్రమశిక్షణతో గత వరంగల్, ఖమ్మం క్యాంపులో ప్రతిభా ఆధారంగా వీరు ఎంపిక అయ్యారని ఇప్పుడు సైనిక క్యాంపులో ప్రతిభ కనబరిస్తే జాతీయ స్థాయి వరకు కూడా అవకాశం ఉంటుందని, కఠోరమైన శిక్షణ పద్ధతుల ద్వారా టి ఎస్ సి కి సెలెక్ట్ చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 19 వరకు ఈ క్యాంపు కొనసాగుతుందని మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, క్యాడేట్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి: ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ



**జనగామ (కొడకండ్ల) జూన్ 10 (ప్రజాజ్యోతి) :** అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ కొడకండ్ల సూపర్వైజర్ సరళ అన్నారు. మంగళవారం మండలంలోని రేగుల గ్రామంలోని 1వ, 2వ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించి, ఐదు సంవత్సరాలు వచ్చేవరకు పిల్లలు అంగన్వాడి పాఠశాల లోనే ఉండాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఆట, పాట, సృజనాత్మకత ద్వారా విద్య నేర్చుకోవాలని పిల్లలకు ఎలాంటి ఒత్తిడి ఉండకూడదని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, ఏ డబ్ల్యు టీ లు జయమ్మ, స్వరూప, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మహర్షిని నీ ఆశీర్వదించి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి



**రాయపర్తి, జూన్ 10, ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం శివరామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేడుపాక రవి కూతురు మహర్షిణి నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్యక్రమం లో చిన్నారికి ఆశీర్వదించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చెడుపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర ముగింపు సభ ఎల్కతుర్తి

**-డ్రగ్స్ నిర్మూలకై అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేయాలి-హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి**



**ఎల్కతుర్తి జూన్ 10 (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర ఎల్కతుర్తి మండల ముగింపు సమావేశములో కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. జేఏసీ ఐకెపి మహిళా సంఘాలు ఏప్రిల్ 21వ తారీకు నుండి మంగళవారం వరకు ఆరు మండలాల కోసం ఎండాకాలాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి గ్రామంలో ర్యాలీలు చేస్తూ మహిళలను , విద్యార్థులను ,యువకులను, రాజకీయ నాయకులను వివిధ ప్రజా సంఘాలను సమీకరించి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి 15 సంవత్సరాల వయసు మొదలుకొని 25 సంవత్సరాల వయసున్న విద్యార్థి యువకులు డ్రగ్స్ కు అలవాటై చదువుకు దూరంగా ఉండటం అనారోగ్యాలకు గురి కావడం వాటి తీవ్రత ఎక్కువ కావడం వల్ల అర్ధాంతరంగా చనిపోవడం మూలంగా ఎన్నో కలలు పెట్టుకున్న తల్లిదండ్రులు పిల్లలు లేని అనాథలుగా మిగిలిపోయి ఒంటరి వారు కావడం చాలా బాధాకరం ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిర్మూలన కోసం ఉక్కు పాదాన్ని మోపాలని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇవ్వడం మూలంగా పోలీస్ నార్కోటిక్ శాఖల వాళ్లు గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరాను అణిచివేయడంలో పట్ల కృతులైనట్లు ఈ మధ్య దుబాయిలో జరిగిన 138 దేశాల సమ్మిట్ లో తెలంగాణ నార్కోటిక్ విభాగానికి మంచి గుర్తింపు రావడం తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పైన తీసుకున్న చర్యలకు నిదర్శనంగా భావించాలని పేర్కొన్నారు. ఒక ప్రభుత్వమే బాధ్యత తీసుకోవడం కాకుండా సమాజంలో ఉన్నటువంటి వివిధ వర్గాలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రధానంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరం కలిసి ఈ డ్రగ్స్ మహమ్మారిని మన రాష్ట్రంలో లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెఏసి కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ , బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పిసిసి సభ్యులు,,ఉప్పుల కుమారస్వామి, గాండ్ల పద్మ , ఏపిఎం రవీందర్, వేముల జగదీష్, చుంచు ఐలయ్య,పెట్టెం కుమారస్వామి తాళ్లపల్లి జగన్ తాళ్ల పెల్లి ప్రభాకర్ , తెలంగాణ అంబేత్కర్ సంఘం నాయకులు మేకల చేరాలు, సాతురి రాజమౌళి ,సాతురి చంద్రమౌళి, సీసీలు శ్రీనివాస్ ,రవీందర్ ,హైమావతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత, సరోజన,మండల మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి**




**వరంగల్ సిటీ, జూన్10(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32 డివిజన్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక కార్పోరేటర్ పల్లం పద్మ రవి, ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల రాజు తో కలిసి ఇంటింటికి తిరుగుతూ మన బస్తి%-%మన బడి, ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందుతుందని, ప్రైవేటు పాఠశాలలను నమ్మి డబ్బు వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు రావడానికి, పేద విద్యార్థుల కుటుంబాల మీద ఆర్థిక భారం పడకుండా నాణ్యమైన బోధన ద్వారా మోడల్ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజు, కవిత, శోభారాణి, రాధిక, శ్రీధర్, వాసుదేవ్ మరియు సమాచార హక్కు చైతన్య సమితి సాదుల పూర్ణ చందర్, మల్లిపెద్ది సునీత, ఐతం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలాగా పాఠశాలల పునః ప్రారంభం చేయాలి

**మండల పరిషత్ అబివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**



**పరకాల, జూన్ 10, ప్రజా జ్యోతి:**జూన్ 12 న పాఠశాలల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకుని పాఠశాలను అందంగా తీర్చిదిద్ది పండుగ వాతావరణంలోపునః ప్రారంభంచేయాలనిసూచించారు.ప్రతిపాఠశాలలోప్రదానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్ ఆశా ,పేరెంట్స్ కమిటీ సభ్యులు ,విఓ, లైన్ మెన్ లతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

# బస్సు చార్జీలను తగ్గించాలి

**బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్**



**పరకాల, జూన్ 10, ప్రజా జ్యోతి:**తెలంగాణ ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు గాజులు నిరంజన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు చేయడం లేదని ఒక ఆర్టీసీలో మాత్రమే మహిళలకు ఫ్రీ ఇచ్చి వారికి ఇచ్చిన ఫ్రీ చార్జీలను పురుషుల నుండి వసూలు చేయాలనే ఉద్దేశంతో ఒకేసారి అత్యధికంగా బస్సు చార్జీలు పెంచడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థుల బస్సు పాసులపై 20 శాతం పెంచడం బాధాకరమైన విషయమని, ఇప్పటికైనా పెంచిన బస్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను తగ్గించకుంటే పరకాల బిజెపి పక్షాన భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# హైవే రోడ్డు ఆక్రమించి ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగిస్తున్న వారికి నోటీసులు జారీ

**- ఎస్సై తిరుపతి**



**బయ్యారం, జూన్ 10. ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఇల్లందు -మహబూబాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పుట్ పాత్ ఆక్రమించి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులకు, ఇతర నిర్మాణాలు చేపట్టి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో ఎస్సై తిరుపతి తమ సిబ్బందితో కలిసి రోడ్డు అక్రమించిన వారికీ మంగళవారం పోలీసులు నోటీసులను నేరుగా అందచేశారు. నోటీసులు అందుకున్న వారు వారం రోజుల్లో ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ఆర్అండ్ బి రహదారి డ్రైనేజీ అవతల షాపులు ఉండాలని లేని ఎడల చట్ట పరంగా చర్యలు తీసీకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 10, ప్రజా జ్యోతిః** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పటిష్ట భద్రత పర్యవేక్షణలో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులు,అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి వివరాలు, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల విభాగం అధికారులు ప్రసాదరావు, ఇతర అధికారులతో పాటు



వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాసరావు, రజనీకాంత్, శ్యాంసుందర్, లక్ష్మణ్, ఎండి. నేహాల్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# వరుస చోరీలకు పాల్పడిన దొంగలు అరెస్టు

**-ఆరుగురికి రిమాండ్ కు తరలింపు-వివరాలు వెల్లడించిన డిఎస్పి సంపత్ రావు**





**గణపురం ప్రజాజ్యోతి జూన్ 10ః**
గత కొద్దిరోజులుగా భూపాలపల్లి తో పాటు గణపురం ,మణుగూరు ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు అంతరాష్ట్ర ముఠా దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ పంపించినట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు వెల్లడించారు మంగళవారం తన ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కు చెందిన దురిశెట్టి స్వామితో పాటు మైనాశివ వాంకుడోత్ సాయికుమార్ కురిమిళ్ళ రమేష్ షేక్ బాబావాలి నెరవట్ల అజయ్తో సహా సహకరించిన మరో వ్యక్తి దొరిశెట్టి శంకర్లను అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు వెల్లడించారు గత నెల 8వ తేదీ నుంచి 30వ తేదీ వరకు భూపాలపల్లి గణపురం ఏరియాలలో సింగరేణి క్వార్టర్స్ను టార్గెట్గా చేసుకొని 15 చోరీలకు పాల్పడినట్లు గుర్తించినట్లు ఆయన వెల్లడించారు ఇందులో భాగంగా వారి నుంచి 37.5 తులాల బంగారం రెండు కేజీల 125 గ్రాముల వెండి మూడు ద్విచక్ర వాహనాలు రెండు టీవీలు ఒక లాప్టాప్ ఒక హెూమ్ థియేటర్ ఒక గ్యాస్ సిలిండర్ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించిన ఆయన మొత్తంగా వాటి విలువ 35 లక్షల 95 వేల 260 రూపాయలు ఉంటుందని స్పష్టం చేశారు ఈ సమావేశంలో సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు తో పాటు ఎస్ఐలు సాంబమూర్తి,రమేష్, రాజు, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనము తయారు చేయు ప్రతి విషయంలో జాగ్రత్త పాటించాలి

**-డిఇఓ భోజన్న**



**రఘునాథపల్లి, జూన్ 10 ( ప్రజాజ్యోతి ):**
మంగళవారం జడ్పిహెచ్ఎస్ రఘునాథ్ పల్లి కాంప్లెక్స్ పరిధిలో ప్రధానోపాధ్యాయులకు మరియు మధ్యాహ్న భోజనం తయారు చేయు వర్కర్స్ కు మధ్యాహ్నం భోజనం తయారు చేయు విధానంపై జరుగుతున్న ఒకరోజు ట్రైనింగ్ కు హాజరైన జనగామ జిల్లా డీఈవో భోజన్న మరియు పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనంను ఉపయోగించే వస్తువులను క్వాలిటీ చూసి శుభ్రతగా తయారు చేసి వడ్డించాలని మధ్యాహ్న భోజనం తయారు చేయు ప్రతి విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు గౌరవ డిఇఓ వెంట రఘునాథపల్లి మండలం ఎంఈఓ రఘునందన్ రెడ్డి, ఆర్ పి అంకం రవీందర్ పాఠశాల హెచ్ఎం రమేష్, కాంప్లెక్స్ సి ఆర్ పి కనకయ్య పాల్గొన్నారు.

# సఖి కేంద్రం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 10, ప్రజా జ్యోతిః**
నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం త్వరలోనే ప్రారంభించే విధంగా ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. భవన ప్రాంగణంతోపాటు కార్యాలయ గదులను పరిశీలించారు. భవనంలో కార్యాలయాల ఏర్పాటు, వసతుల కల్పన, తుది దశ పనుల గురించి ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి జయంతిలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం కోఆర్డినేటర్ హైమావతి, ఆర్ అండ్ బి డీఈ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓఆర్ ఆక్ట్ ని అమలు చేయాలి

**మాజీ వార్డు కౌన్సిలర్ పొరండ్ల సంతోష్.**



**పరకాల, జూన్ 10, ప్రజా జ్యోతిః**సాదా బైనామను పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పరకాల, మాదారం శివారు వ్యవసాయ భూములకు ఆర్ఓఆర్ 13(%దీ) 13(జ%) ఆక్ట్ ని అమలు చేయాలని మాజీ మూడో వార్డు కౌన్సిలర్ పొరండ్ల సంతోష్ కోరారు. ఈ సందర్భంగా పోరండ్ల సంతోష్ మాట్లాడుతూ పరకాల పట్టణం 2013 వ సంవత్సరంలో గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీగా అవతరించింది గతంలో సాదా బైనమ తో అనేక వ్యవసాయ భూములు క్రయ విక్రయాలు జరిగినాయి పరకాల శివారు సుమారు 3000 ఎకరాలు మాదారం శివారు సుమారు 2000 ఎకరాలతో విస్తీర్ణం కలదు, గత" 12 సంవత్సరాల నుండి పరకాల పట్టణంలో సాదా బైనామా అమలు చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతూ పట్టాదర్ పాస్ బుక్ లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోలేక పోతున్నారు. ముఖ్యంగా రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు, బ్యాంకు వ్యవసాయ రుణాలను, పడించిన ధాన్యాన్ని విక్రయాలు చేసినప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలు కావాలని సంబంధిత అధికారులు అడగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో తీవ్ర మనోవేదనకు గురవుతూ, రైతులు తీవ్ర స్థాయిలో తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్న క్రమంలో సాదా బైనామాలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , హనుమకొండ జిల్లా కలెక్టర్ లను రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు.

# సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొన్న బైక్

**-వ్యక్తికి గాయాలు.**

**బయ్యారం,జూన్ 10. ప్రజా జ్యోతిః**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఆలిగేరు బ్రిడ్జి సమీపంలో సైకిల్ పై కట్టెలు వేసుకొని లక్ష్మయ్య అనే వ్యక్తి వెళు తుండగా మహబూబాబాద్ నుండి పల్సర్ బైక్ వాహన దారుడు వెనుక నుండి అదుపు తప్పి సైకిల్ ను ఢీ కొనడంతో సైకిల్ నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి. టు వీలర్ నడుపుతున్న అతనికి కూడా స్వల్ప గాయాలయినట్లు తెలిపారు. తీవ్రగాయాలతో ఉన్న లక్ష్మయ్యను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# గ్రామ సభ ద్వారానే ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలి

**- ఎంపీడీవో కి వినతి పత్రం**



**శాయంపేట జూన్ 10 ప్రజా జ్యోతి:** గ్రామసభ ద్వారానే ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ జరగాలని బహుజన సంక్షేమ సంఘం నాయకులు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామ సభ ద్వారా నిర్వహించకుండా, ఇష్టం వచ్చిన రీతిలో ఎంపిక ప్రక్రియ చాటుమాటున ఎందుకు ఎంపిక చేశారని ఎంపీడీవో ని అడగగా ఈ ఎంపిక ప్రక్రియతో మాకు సంబంధం లేదు అది ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. మీరు ఏదైనా అడగాలి అని అనుకుంటే ప్రభుత్వాన్ని అడగండి అని మా దగ్గర కాదు అని చెప్పడం పట్ల ఆయన విధుల పట్ల ఎంత నిజాయితీగా ఉన్నాడో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందని, ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, ప్రజలు చాలా ఆశగా ఉన్నా కానీ దానికి భిన్నంగా భూపాలపల్లి నియోజకవర్గం లోని శాయంపేట మండలం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఎలా జరిగింది అని అధికారులని అడిగితే కమిటీ పైన కమిటీ వాళ్ళని అడిగితే అధికారుల పైన ఒకరిపై ఒకరు చెబుతూ పేద ప్రజలకు అన్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలనకు వ్యతిరేకంగా గ్రామసభల ద్వారా ఎంపిక జరగకుండా ఉండడాన్ని నిరసిస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా మొన్న జరిగినటువంటి ఎంపికను గ్రామసభ నిర్వహించి గ్రామ ప్రజల ఆమోదం చేత లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇట్టి నిరసనను పోలీసుల జోక్యంతో శాంతింపజేసి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి ఎంపీడీవో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, మారపెల్లి విజయ్, మారపెల్లి సుధాకర్, మొగ్గం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# 20 సం లుగా మూత పడిన ప్రభుత్వ పాఠశాల.పునఃప్రారంభం

**- ఎమ్ఈఓ దేవేంద్ర చారి**



**బయ్యారం, , జూన్ 10. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలో సుమారు 22 సంవత్సరాలుగా మూతపడ్డ మొట్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ దేవేంద్ర చారి మంగళవారం పునః ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా మొట్ల గూడెం గ్రామంలో బానోత్ రాజు- బేబీ దంపతులు ఎంఈఓ ఇంటింటికి తిరిగి గ్రామ పెద్దలను, పంచాయతీ కార్యదర్శిని, పిల్లలు తల్లిదండ్రుల సహకారంతో 13 మంది పిల్లలను పాఠశాలలో నమోదు చేయించి ,గ్రామ పెద్దల సహకారంతో, అధికారుల సహాయంతో పునః ప్రారంభించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగనవాడి టీచర్, రాజు , బేబీ,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

**కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 10:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని యస్ ఎం కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి (యస్.యం) చేపట్టిన 5వ రోజు బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామంలోని యువజన సంఘాలను స్థానిక ప్రజాప్రతినిధులను, మహిళా సంఘాలు,అంగన్వాడీ కార్యకర్తల సమన్వయంతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ , ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపర్తి హరిప్రసాద్ గారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను వ్యక్తిగతంగా కలవడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలందరినీ కొత్తపల్లి ఎస్ యం ప్రాథమిక పాఠశాలలో చేర్చడానికి తల్లిదండ్రులు సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కామెడీ శ్రీధర్ రెడ్డి గారు మంత్రి లింగ మూర్తి గారు, గ్రామంలోని పెద్దలు ,యువకులు మహిళా సంఘాల సభ్యులు అంగన్వాడి కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## కొండాపూర్ లో విద్యుత్ అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 10:** గణపురం మండలం కొండాపూర్ ఫీడర్ లో 11కే వీ విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

## ఏవివి పాఠశాలలో బడిబాట కార్యక్రమం




**వరంగల్ సిటీ, జూన్ 10 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఏవివి(ఇ.మీ) ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పోతన నగర్, రామన్నపేట ప్రాంతాల్లో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం పొందిన ఏవివి ఉన్నత పాఠశాలలో చదవడం అదృష్టం కాబట్టి విద్యార్థులంతా ఏవివి పాఠశాలలో చేరాలని కోరారు. విశిష్టఅతిథిగా పాల్గొన్న వరంగల్ మండల విద్యాశాఖ అధికారి గంప అశోక్ కుమార్ మాట్లాడుతూ 80 సంవత్సరాల ఘనచరిత్ర కలిగిన ఈ పాఠశాల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నదని పేర్కొన్నారు. కాబట్టి ఈ యొక్క విద్యాసంస్థలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహింపబడుతున్న ఈ బడిబాట కార్యక్రమం ద్వారా అధిక సంఖ్యలో విద్యార్థులు చేరుచున్నందున పాఠశాల పరిసర ప్రాంతాల విద్యార్థులంతా ఈ పాఠశాలలో చేరి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా సలహాదారులు వాసుదేవులు మాట్లాడుతూ ఈ విద్యా సంస్థ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విద్యాభివృద్ధికి గాను విశేష కృషి చేస్తున్నందున ఈ అవకాశాన్ని బడిఈడు పిల్లలందరూ ఉపయోగించుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. బరుపాటి గోపి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## దుర్గమ్మ తల్లి ఉత్సవాలకు 25వేల విరాళం

## అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాసరెడ్డి



**రాయపర్తి జూన్ 10** ప్రజాజ్యోతి:రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని శివరామాపురం గ్రామం లోని దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలకు గాను 25,000 రూపాయలు విరాళం అంద చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ లో బుధవారం జరుగబోయే దుర్గమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో భాగంగా స్థానిక నాయకుల వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25,000 రూపాయలు చందా(విరాళం) రూపంలో సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి . ఈ సహాయం ను గ్రామస్తులకు అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్,బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు నాగపూరి సోమయ్య, కోల సంపత్, పులిషన్ యకూబ్ రెడ్డి, తాళ్లపెల్లి మల్లేష్, చెడుపాక యాకయ్య, అశోక్, ప్రశాంత్, చెడుపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగ ప్రాణయామం ధ్యానంతో శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 10 (ప్రజాజ్యోతి) :** యోగ ప్రాణయామం తోపాటు ధ్యానం చేయడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని, తద్వారా నిత్యం ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా ఉత్సవాల సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మినీ స్టేడియంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు, జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, జిల్లా అధికారిని డాక్టర్ మమత, డిపిఎం కుమార్ పాల్గొన్నారు.



## నిత్య క్రీడలు మంచి ఆరోగ్యానికి అవసరం

**- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**




**హసన్ పర్తి, జూన్-10(ప్రజాజ్యోతి):** శరీర దారుడ్యం,మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే,కిట్స్ కళాశాల అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం కిట్స్ కళాశాలలో బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( బ్యాట్)కి అనుబంధంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (డబ్ల్యుడిబిఏ) వారు "బాలురు, బాలికల కోసం వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025" ను మంగళవారం కిట్స్ కళాశాల ఆడిటోరియంలో విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిట్స్ కళాశాల అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ యువత తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నిత్యం క్రీడలు, ఆటలు ఆడేందుకు ఎక్కువ మక్కువ కలిగి ఉండాలని సూచించారు.ఇది విద్య తో పాటు ఉత్తమ అభ్యాసం కావాలని,ఇది అద్భుతమైన మనస్సుతో ఆరోగ్యకరమైన శరీరానికి దారి తీస్తుందని తెలిపారు. విజేతలను ముఖ్య అతిథి అభినందించి టోర్నమెంట్‌ను విజయవంతం చేయడంలో నిర్వాహకుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసరు కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువత మొబైల్‌లు, డ్రగ్స్, మద్యపాన ఉత్పత్తులకు అలవాటు పడటం వంటి చెడు పద్ధతులకు బదులుగా గేమ్‌లు, ప్లే ఫీల్డ్‌లను ఆకర్షించాలని కోరారు.ఈ సందర్భంగా డబ్ల్యూడీబీఏ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు,అత్యున్నత స్థాయిలో పోటీ పడేందుకు టోర్నమెంట్ వేదికను అందించిందని అన్నారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రాక్టీస్ లేకుండా క్రీడాకారుడు సాధించేది ఏమీ లేదని,క్రమశిక్షణతో కూడిన కృషితో నిరంతర ప్రయత్నాలు అంతర్జాతీయ అవార్డుల కోసం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుడిబిఏ కోశాధికారి డి.నాగకిషన్, డబ్ల్యుడిబిఏ వైస్ ప్రెసిడెంట్, డా.ఎన్.మోహన్ రావు, కిట్స్ వరంగల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి, డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, జీ కిషోర్, భాస్కర్, కృష్ణవేణి, ఎం. శైలజ, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. ప్రభాకరా చారి, 250 మంది క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీతో సంబరాలు చేసుకుంటున్న నిరుపేదలు

- మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం
- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులు
- ములుగు జిల్లాలో ఎక్కువగా సన్నవడ్లను పండిస్తున్న రైతన్నలు



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలో రైతాంగం ఎక్కువగా సన్నవడ్లను సాగుచేస్తున్న తరుణంలో జిల్లాలో పండించిన వరి ధాన్యాన్ని ఇక్కడి ప్రాంత ప్రజలకు బియ్యం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతినిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయి. 1982 సంవత్సరంలో అప్పటి పాలకులు ఒక్క రూపాయికి కిలో దొడ్డు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా ఆ సమయంలో సంబరాల్లో మునిగిన ప్రజలు అదే తరహాలో నేడు సంతోషాలు వ్యక్తం చేస్తున్నారు.దొడ్డు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా కాదు నిరుపేదలు మాత్రమే ఆహారంగా తీసుకున్నారే తప్ప 80 శాతం ప్రజలు వాటిని ఇతరులకు అమ్మకం చేయడంతో దొడ్డు బియ్యం పథకం పక్కదారి పట్టింది. దీంతో రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుని ప్రతి నిరుపేద వ్యక్తి ధనవంతుడు తింటున్న విధంగానే కడుపు నిండా ఆహారం తీసుకోవాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడమే కాకుండా సన్న వడ్లను రైతులు పండించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించి సన్న వడ్లను పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వడంతో రైతులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నారు.3 నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లాలో అధిక మొత్తంలో రైతులు వారి ధాన్యాన్ని సాగు చేస్తుండగా ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ప్రతి రైతు సన్న వడ్లను పండించడానికే మొగ్గు చూపుతున్నారు.జిల్లాలో పండిస్తున్న సన్న వడ్లను ఇక్కడి జిల్లా ప్రజలకు బియ్యం రూపంలో ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుంది.జిల్లాలోని 10 మండలాల్లో 94,628 తెల్ల రేషన్ కార్డులు కలిగిన నిరుపేదలు ఉండగా ప్రతి నెల వారికి 17 వేల 19 కన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్నందంతో ఐదు వేల 150 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం రేషన్ షాపులకు సరఫరా చేసింది.దీంతో ఒకవైపు రైతులు మరోవైపు నిరుపేదల కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెల్లువిరుస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రుణపడి ఉంటామని పేదలు అంటున్నారు.

**కడుపునిండా తిండి కంటి నిండా నిద్ర పోతున్నాం:**

లబ్ధిదారు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందడంతో ప్రతిరోజు కడుపునిండా తిండి తినడమే కాకుండా కంటి నిండా నిద్రపోతున్నామని జిల్లాలోని ఏజెన్సీ గ్రామానికి చెందిన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన తిండి తినలేకపోయామని,నేడు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందంతో కష్టపడి పని చేస్తూ ఇష్టంతో సన్న బియ్యంతో భోజనం చేస్తున్నామని అన్నారు. పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని వారు హర్షం వ్యక్తం చేశారు.

## ఏనుగులగడ్డ ప్రయాణికుల కల సాకారం చేసిన మంత్రి సురేఖ

- బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కష్టాలపై స్పందించిన మంత్రి
- మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సురేఖ
- సురేఖ విజ్ఞప్తికి రూ. 50 లక్షలు కేటాయించి, తక్షణమే ఏర్పాట్లు చేయాలని అధికారులకు పొన్నం ఆదేశం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



**వరంగల్ సిటీ, జూన్ 10(ప్రజాజ్యోతి):** హనుమకొండ చౌరస్తాకు కూతవేటు దూరంలో ఉన్న ఏనుగులగడ్డ ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో ఎండలో నిలబడి వేచిచూస్తున్న ప్రయాణికుల దీర్ఘకాలిక కలను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సాకారం చేశారు. ఏనుగులగడ్డలో ఆర్టీసీ బస్సు షెల్టర్ లేక పోవడంతో అక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్లే ప్రయాణికులకు నిలువ నీడ కరువైందని, ఎండకు ఎండుతూ... వానకు తడుస్తూ రోడ్లపైనే వారు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాయల్సి వస్తుందని స్థానికంగా పత్రికలలో వచ్చిన కథనాన్ని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా... ఈ విషయంపై మంత్రి సురేఖమ్మ వెంటనే స్పందించారు. హనుమకొండ బస్టాండ్ నుంచి బయలుదేరే పరకాల, ములుగు, నర్సంపేట, ఖమ్మంతో పాటు వివిధ జిల్లాల వైపుగా ప్రయాణం కొనసాగించే ఆర్టీసీ బస్సులు ఏనుగులగడ్డ బస్టాప్ నుంచి నిత్యం పదుల సంఖ్యలో వెళ్తుంటాయని, గతంలో ఈ ప్రాంతంలో ఒక ఆర్టీసీ బస్సు షెల్టర్ ఉండేదని... కానీ కాలక్రమేణ బస్సు షెల్టర్ కనుమరుగు అయింది. దీంతో ఇక్కడ నుంచి వివిధ ప్రదేశాలకు వెళ్ళాల్సిన ప్రయాణికులకు నిలువ నీడలేకపోవడంతో పాటు కనీసం కూర్చునే వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని... పెద్ద సంఖ్యలో ప్రజలు దుకాణాల ముందు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డు పైనే బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారని సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ విషయాలను సుదర్ఘీంగా వివరిస్తూ ప్రత్యేకంగా లేఖ రాశారు. మంత్రి సురేఖ అభ్యర్థన లేఖకు ఆయన వెంటనే స్పందించి, ఏనుగులగడ్డ లో తక్షణమే బస్టాండ్ నిర్మించేందుకు కావాల్సిన నిధులు 50 లక్షలు కేటాయించి తగిన ఏర్పాట్లు చూడాలంటూ ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వ్యాఖ్యానిస్తూ తమ ప్రాంత ప్రజలు, ప్రయాణికుల సమస్యలపై స్పందించినందుకు తన సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కాగా, తమ దీర్ఘకాలిక సమస్యను పరిష్కారం దిశగా కృషి చేసినందుకు మంత్రి సురేఖకు స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## పాల ఉత్పత్తి దారుల చైర్మన్ ఎన్నిక



**కోనరావుపేట: జూన్.10(ప్రజాజ్యోతి):**
మండలంలోని ధర్మారం గ్రామంలో కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తి దారుల అధ్యక్షునిగా ఆసరి ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు డైరెక్టర్లుగా మల్లబోయిన శ్రీనివాస్ పొట్లపల్లి గౌతమ్ రావు పుట్ట బాలయ్య గంగుల బాలకిషన్ మూడుకే మల్లయ్య తాళ్లపల్లి పాపయ్య పరశురాములు పొట్లపల్లి శ్రీనివాసరావు పొట్లపల్లి కిషన్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాల ఉత్పత్తిదారుల మేనేజర్ రవీందర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**వీణవంక జూన్ 10:(ప్రజా జ్యోతి):**
వీణవంక మండల కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎమ్మెల్యేగా ఎన్నికై నిత్యం ప్రజల మధ్య ఉంటూ సీఎం రేవంత్ రెడ్డి,ఏఐసీసీ పెద్దలకు నచ్చిన నాయకులు గా ఉన్న కవ్వంపల్లి రాబోయే రోజులలో మరిన్ని పదవులు చేపట్టి కరీంనగర్ జిల్లాకు సేవ చేయాలని కోరారు.ఎమ్మెల్యే గా తన మేధస్సును ఉపయోగించి అపారమైన సేవ చేస్తున్న ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని కోరుకున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు,ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి,నాయకులు ఈదునూరి పైడి కుమార్,కట్కూరి ఉపేందర్ రెడ్డి,జున్నుతుల మల్లా రెడ్డి,అందె కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, గోటే రాజయ్య,ఉయ్యాల నాగరాజు,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,బండి మహేష్,కొలిపాక మల్లయ్య తదితరులు పాలుగోన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కొనరావుపేట: జూన్.10(ప్రజాజ్యోతి):**
మండలంలోని కొలనూరు గ్రామంలో నూతనంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా ఓరగంటి శంకర్ అధ్యక్షులు ఓరగంటి నరసయ్య ప్రధాన కార్యదర్శి సురేష్ ఉపాధ్యక్షులు అభిషేక్ కోశాధికారి రాజు లను ఎన్నుకోవడం జరిగింది.

# నకిలీ విత్తన విక్రయాలపై సమాచారం ఇవ్వండి

**– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 10, ప్రజా జ్యోతి:**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై వరంగల్ కమిషనరేట్ పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఈ నకిలీ విత్తనాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను, పురుగు మందులు విక్రయిస్తుతే పిడి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని. నకిలీ విత్తనాలను విక్రయాలను నియంత్రియించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని. ఇప్పటికే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఒక కోటి 23 లక్షల విలువ నకిలీ పురుగు మందులు, విత్తనాలతో పాటు పెద్ద ఎత్తున గడ్డి మందును స్వాధీనం చేసుకోవడం తో పాటు 14మంది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు తరలించడం జరిగిందని. ఇకపై ఎవరైనా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఫోన్ నంబర్ 7799848333 ఫోన్ నంబరకు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# వీణవంక లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**-11 సంవత్సరాల నరేంద్ర మోదీ ప్రభుత్వం -అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శం**

**-బిజెపి కార్యకర్తలు అందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.**

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి**





**వీణవంక జూన్ 10:(ప్రజాజ్యోతి):**
వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల స్థాయి నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 11 సంవత్సరాల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.370 ఆర్టికల్స్ రద్దు,అయోధ్య రామ మందిర నిర్మాణం,ట్రిపుల్ తలాక్ బిల్లు, వంటి సాహసోపితమైన నిర్ణయాలను నరేంద్ర మోడీ గారు చేపట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. పహల్గాం గాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన తీరును యావత్ ప్రపంచమే మెచ్చుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్,ప్రోగ్రాం కన్వీనర్లు,ముత్యాల రవీందర్ దాసరి భాస్కర్,నాయకులు పెద్ది మల్లారెడ్డి,మారుమూల కొమరయ్య,శ్రీనివాస్, లింగారెడ్డి,కొండల్ రెడ్డి,ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చక సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర డిడిఏన్ ఉపాధ్యక్షుడు ప్రభాకర చార్యులు**



**చొప్పదండి ,జూన్ 10 (ప్రజా జ్యోతి):**
అర్చకో హరి సాక్షాత్తు అన్న మాదిరి రాష్ట్రంలోని అర్చకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర డిడిఏన్ సంఘం ఉపాధ్యక్షుడు ప్రభాకరచార్యులుఅన్నారు.మంగళవారం అర్చక ఉద్యోగ సంక్షేమ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి పిలుపుమేరకు డిడిఏన్ ఆలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రిభట్టిమల్లువిక్రమార్క దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గోత్రనామాలతొ ప్రత్యేక పూజలు నిర్వహించామనితెలిపారు.అర్చక ఉద్యోగులతో పాటు ధూపదీప నైవేద్య అర్చకులు కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంసంతోషకరమన్నారు.తుమ్మితే ఉడిపోయే ముక్కు మాదిరి ఉన్న డిడిఏన్ అర్చకుల సేవలను ప్రభుత్వం గుర్తించిందన్నారు.డిడిఏన్ పథకం కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖరరెడ్డి సమయంలో ఏర్పాటైందన్నారు.డిడిఏన్ పథకంమారుమూలగ్రామీణప్రాంతాల్లోపూజలకునోచుకుంటున్నాయనిఏంతోమంది పెదఅర్చకులకుఉపాధికల్పిస్తుందన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో అర్చకుల పక్షపాతి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అర్చకుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టారనిఅన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కోసం 41రోజులపాటు డిడిఏన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలునిర్వహించనున్నట్లుఆయనతేలిపారు.డిడిఏన్అర్చకులకు ఆరోగ్య కార్డులు అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. డిడిఏన్ అర్చకుల నేలవారి పారితోషికం పెంచాలని కోరారు.